# స్త్రీ దైవాధికారముతో వాక్యాన్ని బోధించగలదా?

| Key Term |
| --- |
| **Αύθεντεο** |
| *authenteo* = "authority" (Good or Bad?) |

**బోధించగలదు. గాని అది అందులో భక్తిహీనత వుండరాదు!**
దేవుడు తన పరిచర్యాభివృద్ధి కొరకు సత్‌భక్తులను దీనులను కోరుకుంటాడు. అయితే అన్యప్రాంతమైన ఎపెసులో అబద్ధ బోధకులు సంఘమందు విస్తరించారు. తిమోతికి వ్రాసిన మొదటి పత్రికలో పౌలు పలు1ఃమార్లు కల్పనాకథలను గూర్చిన అబద్ధబోధకులనుగూర్చి వంశావళుల లను గూర్చి ప్రస్తావించాడు. వారిని గూర్చి నపుంసక పదజాలముతో మాట్లాడుతూ... అట్టి ప్రజలు, కొద్దిమంది, వీరు, వారు అంటు సంబోధించాడు. ఈ నపుంసక పరిభాష నందు అబద్ధ బోధకులలో స్త్రీ పురుషులిద్దరు వున్నారని సూచించుచున్నది. (1తిమోతి 1:3-7, 4:7, 5:15, 6:3, 6:9, 6:17-18, 6:20).పౌలు అబద్ధబోదలన్నియు వెంటనే తీసివేయబడాలని కోరుకున్నాడు. మరి ముఖ్యముగా (1తిమోతి 2:11-12) పౌలు ఒక ప్రత్యేకమైన అదికారము/అబద్ధబోధపై దృష్టి నిలిపాడు.

"స్త్రీలు మౌనముగా వుండి సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను.
స్త్రీ మౌనముగా వుండవలసినదేగాని, ఉపదేశించుటకైనను పురుషునిమీద
అధికారము చేయుటకైనను ఆమెకు సెలవియ్యను"

**మౌనముగా వుండుట, నేర్చుకొనుట, స్త్రీ ఉపదేశించుట ...**
అధికారమును గూర్చి ఈ వాక్యభాగమందు వ్రాయబడిన ప్రత్యేక పదమును మనము దాటిపోక ముందు ఇందులోని రెండు విషయాలను గుర్తించుట అవసరము.

1. జాగ్రత్తగా చూడండి. పౌలు 2:9లోని 'స్త్రీలు" అనే బహు వచనమును 2:11-15లో స్రీ అనే ఏక వచనమును వాడాడు. మెలికగా కనిపించే ఈ బహువచనము/ఏకవచమందు బహువచన మును ఒక మూలపదముగా తీసికోవాలి. పౌలు ఒకవేళ స్త్రీలందరిని గూర్చి విశ్వవ్యాప్తముగా చెప్పగోరితే, వాక్యమంతటిలో ఎందుకు బహువచనాన్ని వాడలేదు? దీనినిబట్టి చూసినప్పుడు, కేవలం అప్పుడు ఎఫేసీలో వున్న అబద్ధ బోధకులకు తప్ప నేడు ఇది అందరికి వర్తించదని మనము గ్రహించాలి.

2. పౌలు ఒక స్త్రీని ఉద్దేశించి ప్రత్యేకముగా ఇక్కడ మాట్లాడాడు. ఆ స్త్రీని ఒక విద్యార్థివలె నేర్చుకొనవలసిందిగా ఆదేశించాడు. పౌలు అబద్ధ బోధకులలో (స్త్రీ పురుషుల) ఒక పునరుత్థరణ తీసుకురావాలనుకున్నాడే తప్ప ప్రపంచములో స్త్రీలందరూ మౌనముగా వుండాలని వుద్దేశించలేదు.

**అథటియో = ఒక్కసారి మత్రమే**

పౌలు తన వ్రాతలన్నిటిలో అధికారమును గూర్చిన ఈ అసాధారణ పదమును ఒకేఒక్కసారి మాత్రమే ప్రయోగించాడు. పౌలు మరియు ఇతర గ్రంథకర్తలు అధికారమును గూర్చి మాట్లాడే సమయములో ' ఎక్సోసియా'' అనే పదమును వాడారు. అది నూతననిబంధనలో 105 సార్లు పేర్కొనబడింది.
ఈ అథటియో ఒక ప్రత్యేక పరిస్తితిని జ్ఞాపకము చేసేదిగా వున్నది. ఈ ప్రత్యేక పదము అపోక్రిఫా వాక్య భాగాలలో రెండుమార్లు వాడబడింది. 'పిల్లల బలిఅర్పణ' మరియు 'నరహత్య' సందర్భాలలో దీనిని వుపయోగించారు (పొలోమోను జ్ఞానగ్రంథమును 12:6 చూడండి). మరియు 'ప్రారంభికుడు' అని ఒకవ్యక్తిని పిలిచే సందర్భములో వాడారు (3 మక్కాబీయులు 2:28-29 చూడండి). ముఖ్య విషయ మేదనగా ఈ అథటియో అనేది అధికార విషయంలో సర్వసాధారణముగా వుపయోగించే పదము కాదు. (పురుషుల కంటే స్త్రీలు సులభముగా మోసపోతారా? ఒన్ పేజర్ని చూడండి). అర్తెమీని సేవించే స్త్రీలు పురుషులపై శాప వచనాలను ఉచ్ఛరిస్తారు, బహుశ ఈ స్త్రీ వారి వలె వుండవచ్చని కొద్దిమంది నమ్ముతారు.

**అథటియోలో మంచి - చెడు**

పౌలు అనుమతించని అధికారము ఎటువంటిది? ఇక్కడ మనకు రెండు అవకాశాలున్నాయి.

1. దైవభక్తిగల స్త్రీలకున్న అధికారమును నియంత్రిస్తు పౌలు మాట్లాడుతున్నాడా?

2. తమ్మునుతాము చూపించుకొనుట, దోచుకొనుట, పురుషులపై ఘాతకమైన అధికారమును చూపించే స్త్రీలను నియంత్రిస్తూ మాట్టాడుతున్నాడా? విషయము ఎంతో స్పష్టముగా అర్థమౌ చున్నది. పౌలు తమ్మునుతాము చూపించుకునేవారిని, గర్వముతో నిండియున్న అబద్ధ బోధకు లనుగూర్చి మాట్లాడుతూ వారిని నియంత్రిస్తున్నాడు.

**పౌలు ఈ అథటియో అనే పదమును ఎఫెసులోని అబద్ధబోధ విషయమై మాట్లాడుతూ ఎవరుకూడా ఎవరిపై అధికార పెత్తనము కలిగివుండకూడదని ఉద్ఘాటించాడు**

**ముగింపు**

అబద్ధబోధకులందరూ మౌనముగా వుండి అబద్దాలను బోధించడం మానివేసి సత్యాన్ని నేర్చుకునే వారుగా వుండవలెను. అబద్ధబోధకులు అధికారమును దోచుకొని విశ్వాసులపై నాడునేడు సంఘముపై పెత్తనము చెలాయించుట పౌలు అనుమతించలేదు. స్త్రీ పురుషులైన దైవభక్తిగల బోధకులు అణుకువకలిగి జీవించాలి.

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?